క్లుప్తంగా

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి క్రైమ్: అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కోడూరు చలపతి కుటుంబానికి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. కోడూరు చలపతి హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారు అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రభుత్వం నుంచి రావలసిన రూ.లక్ష చెక్కు రూపంలో నళినికి అందజేశారు.

రిఫ్రిజిరేటర్ వితరణ



తెలుగుతల్లి వృద్ధాశ్రమానికి రిఫ్రిజిరేటర్ అందిస్తున్న కేపీసీ ఫౌండేషన్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: కేసీ పుల్లయ్య 12వ వర్ధంతి సందర్భంగా కేపీసీ ఫౌండేషన్ వారు తెలుగు తల్లి వృద్ధాశ్రమంలోని వృద్ధుల సౌకర్యార్థం శుక్రవారం ఒక రిఫ్రిజిరేటర్‌ను వితరణ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేపీసీ ప్రాజెక్ట్ హెడ్స్ డీజీఎం ఎం.శ్రీధర్, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీవీ.ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం




ప్రపంచ జల దినోత్సవంలో ప్రసంగిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ : ఎస్వీయూ భూగర్భ శాస్త్ర విభాగం, తిరుపతి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వీసీ ఆర్.రామ్మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నీటి లభ్యత, వినియోగం, కొరత వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశోధనలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో నీటి సంక్షోభం ప్రజలను పీడిస్తుందన్నారు. ప్రతి పౌరుడు నీటి సంరక్షణకు ప్రతిన బూనాలని కోరారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తులసి రామకృష్ణారెడ్డి, పాండిచ్చేరి వర్సిటీ ప్రొఫెసర్ శివమూర్తి రెడ్డి, జియాలజీ విభాగాధిపతి సురేష్, రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

13 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడిపిన 13 మందికి రూ.1.30 లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు 13 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

గజ వాహనంపై కరకంఠేశ్వరుడు



కటాక్షిస్తున్న కామాక్షీ సమేత కరకంఠేశ్వరుడు

నగరి : పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కామాక్షీ సమేత కరకంఠేశ్వర స్వామి గజ వాహనంపైనుంచి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తిప్రపత్తులతో ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలో సురుటుపల్లెలోని శ్రీ సర్వ మంగళా సమేత శ్రీ పళ్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం భక్తిప్రపత్తులతో ప్రదోష పూజలు నిర్వహించారు. నందీశ్వరుడు, వాల్మీకేశ్వరస్వామికి ఏక కాలంలో పూజలు చేశారు. ఈ పూజలకు ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఆలయ చైర్మన్ ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కవిత, మంజుల, ఉమాపతి, మునివేలు, ఆనంద్ ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిఘా నీడన రుయా

- రుయా భద్రతకు యంత్రాంగం చర్యలు
- 120 హెచ్‌డీ సీసీ కెమెరాల ఏర్పాటు
- రోగుల భద్రతకు పెద్దపీట



రుయాలో సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆస్పత్రి ఇకపై నిఘా నీడన ఉండనుంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులతో పాటు వైద్యసిబ్బంది, వైద్యసేవలు సంబంధించిన ప్రతి అంశం ఇకపై సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కానున్నాయి. తిరుపతి రుయా ఆస్పత్రికి రోజూ వందలాది మంది రోగులు, వారికితోడుగా సహాయకులు వస్తుంటారు. దీంతో రుయా నిత్యం రద్దీగా ఉంటోంది. అలానే వైద్యసేవలు అందించేందుకు వందలాది మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. రుయా ప్రాంగణం వేలాదిమందితో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో పర్యవేక్షణ సమస్యగా మారింది. రుయాలో సరైన నిఘా వ్యవస్థ లేకపోవడంతో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. రోగుల భద్రత సమస్యగా మారింది. దీంతో పాటు ఆస్పత్రి ప్రాంగణంలో తరచూ వాహనాలు చోరీకి గురవుతున్నాయి. రుయా పరిసర ప్రాంతాల్లో నిత్యం అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. చోరీలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా నిఘా వ్యవస్థ లేకపోవడంతో సరైన పరిష్కారం లభించడం లేదు. వీటిని అరికట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. ఇక అత్యవసర విభాగంలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. ఆస్పత్రిలో వైద్యులు విధులకు సరిగా రావడం లేదని, అక్కడక్కడా రోగుల నుంచి కిందిస్థాయి సిబ్బంది డబ్బులు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. వీటన్నింటిని నిలువరించడం అధికారులకు సవాల్‌గా మారింది. దీంతో రుయా అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఆస్పత్రిలో రోగుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇటీవల ఆస్పత్రిలో పూర్తిస్థాయి నిఘా ఉంచేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

120 హెచ్‌డీ సీసీ కెమెరాలు..

రుయా ప్రాంగణం, ఆస్పత్రి అత్యవసర విభాగం, పరిపాలన విభాగంతో పాటు అన్ని వార్డులు, ఓపీ విభాగాలు, పార్కింగ్, మందుల షాపులు ఇలా అన్ని ప్రాంతాలను కలుపుతూ మొత్తం 120 సీసీ హెచ్‌డీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అత్యంత క్లారిటీతో వీక్షించేలా వీటిని ఆధునికంగా ఏర్పాటు చేశారు. రోగుల భద్రత, రోగులకు అందుతున్న వైద్యం, వార్డుల పర్యవేక్షణ, శానిటేషన్, సెక్యూరిటీ విధుల పర్యవేక్షణ వంటి అంశాలపై నిత్యం పరిశీలించేందుకు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశారు.

వారం రోజుల సామర్థ్యం..

రుయాలో రోగుల భద్రత, ఆస్పత్రి పర్యవేక్షణకు పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశాం. రుయా ప్రాంగణంలోని ప్రతి ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టేలా 120 హెచ్‌డీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. రోగుల భద్రత, వాహనాల చోరీ అంశాల్లో ఏదైనా చోటు చేసుకున్నప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాలి. సీసీ ఫుటేజీ స్టోరేజ్ సామర్థ్యం కేవలం వారం రోజుల మాత్రమే ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తించి ఏదైనా ఇబ్బందులు వస్తే వెంటనే స్పందించి బాధితులు ఫిర్యాదు చేయాలి. ముఖ్యమైన వార్డుల్లో పర్యవేక్షణకు కనీసం ఆరు నెలలు ఫుటేజీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

– డాక్టర్ రవిప్రభు, రుయా సూపరింటెండెంట్

సత్యవేడు అభ్యర్థిని మార్చకుంటే ఓటమి తప్పదు

– సత్యవేడు టీడీపీ నేతల హెచ్చరిక



మాట్లాడుతున్న సత్యవేడు టీడీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు తిరుపతి

తిరుపతి కల్చరల్: గతంలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన ఆదిమూలంను సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడం దుర్మార్గమని, అతని అభ్యర్థిత్వాన్ని మార్చకుంటే సత్యవేడులో టీడీపీకి ఓటమి తప్పదని ఆ నియోజకవర్గ టీడీపీ నేతలు టీడీపీ అధినేత చంద్రబాబుకు హెచ్చరిక చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగలాపురం క్లస్టర్ టీడీపీ ఇన్‌చార్జ్ ఎండీ.కుమార్, టీడీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కె.తిరుపతి మాట్లాడుతూ సత్యవేడు టీడీపీ అభ్యర్థి ఆదిమూలం పట్ల వారు వ్యతిరేకతను వ్యక్తం చేశారు. గతంలో టీడీపీకి వ్యతిరేకంగా వ్యవహరించడంతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన ఆదిమూలం అభ్యర్థిగా ఉంటే మాత్రం సత్యవేడులో టీడీపీ ఓడిపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా స్పందించి సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వారితో పాటు టీడీపీ బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లు బాబు, దేవ, మునివేల్, మహేష్, సామరాజ్ పాల్గొన్నారు.


ప్రతి పుస్తకం డిజిటలైజ్ కావాలి



వీసీ శ్రీకాంత్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రంథాలయ సిబ్బంది, అధికారులు

తిరుపతి సిటీ : నేటి ఆధునిక యుగంలో ప్రతి పుస్తకాన్ని డిజిటలైజ్ చేసి పాఠకులకు అందుబాటులో ఉండేలా చూడడం గ్రంథాలయ ఉద్యోగుల కర్తవ్యమని ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జాతీయ గ్రంథాలయ మిషన్ ఆధ్వర్యంలో వర్సిటీలో జరుగుతున్న ఉద్యోగుల 33వ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న పౌరగ్రంథాలయ సిబ్బంది వీసీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చొరవతో మంత్రిత్వశాఖ ప్రోత్సాహంతో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వీసీని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర పౌర గ్రంథాలయ సిబ్బంది, ఎస్వీయూ గ్రంథాలయ అధికారి సురేంద్రబాబు, ద్రావిడ వర్సిటీ గ్రంథాలయ అధికారి దొరస్వామి పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



శ్రీవారి దర్శించుకున్న ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిల్ కుమార్ సింగల్, మంత్రులు శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి

తిరుమల: తిరుమల శ్రీవారిని శుక్రవారం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, రాష్ట్ర మంత్రులు శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు దిలీప్ సర్కార్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

భూగర్భ జలాలను రక్షించుకుందాం



అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చంద్రగిరి: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఆ సంస్థ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెంకటరామాపురం వడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులు గ్రామస్తులకు మంచినీటి ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుమలత, ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ అరుణకుమారి దొమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయండి

తిరుపతి తుడా: ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సీ-విజిల్ యాప్‌కు ఫిర్యాదు చేయాలని తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసే అంశాల్లో డబ్బులు, లిక్కర్ పంపిణీ, బెదిరింపులు, ఉచిత బహుమతులు పంపిణీ, ఆయుధాల ప్రదర్శన, ఫేక్ న్యూస్ అంశాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపాలని ఆమె కోరారు. వాయిస్‌లను సైతం సీ-విజిల్ యాప్‌లో పంపించవచ్చన్నారు. అదేవిధంగా కంట్రోల్ రూములోని 0877-2256766 నంబర్‌కు కాల్ చేసి కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయవచ్చని ఆమె కోరారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

తిరుపతి రూరల్: తిరుపతి శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా బ్రాహ్మణపట్టు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. చివరి రోజు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నీటి ప్రాముఖ్యత గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందించారు. ముగింపు కార్యక్రమానికి వెంకటేశ్వర పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. యువత గ్రామాల్లోకి వచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ వీఎల్ఎన్ రెడ్డి, డాక్టర్ సరళ, డాక్టర్ లీలావతి, డాక్టర్ వాణి, డాక్టర్ గణేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు పల్లె జానపద స్వరగానం

తిరుపతి కల్చరల్: కనుమరుగవుతున్న జానపద పాటలను పరిరక్షించి నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఎస్వీయూనివర్సిటీలోని ఆర్ట్స్ బ్లాక్‌లో పల్లె జానపద స్వరగానం కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జానపద స్వరగానం కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది జానపద కళాకారులు పాల్గొననున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రచయిత ధనాశి ఉషారాణి స్వీయ రచన చేసిన పంచరవళి సంతకం పుస్తక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాభిమానులు, కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎన్ఎస్‌యూలో క్యాంపస్ డ్రైవ్

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం(ఎన్ఎస్‌యూ) మోడల్ కెరియర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కేంద్రీయ సంస్కృత పాఠశాలలో సంస్కృత అధ్యాపకుల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో వర్సిటీ నుంచి 8మంది విద్యార్థులు అధ్యాపక ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమశ్రీ, మోడల్ కెరియర్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జేబీ చక్రవర్తి, అరుణాచల్ ప్రదేశ్ వివేకానంద కేంద్రీయ పాఠశాల ప్రిన్సిపల్ కే.జయసర్కార్, ఎం.మారుతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతిని జగనన్నకు కానుకగా ఇద్దాం



తిరుపతి 38వ డివిజన్‌లోని పార్టీ శ్రేణులతో సమావేశమైన భూమన అభినయ్‌రెడ్డి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : తిరుపతి ఎమ్మెల్యే సీటును వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మొదటి కానుకగా ఇద్దామని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. తిరుపతి 38వ డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ డివిజన్ పార్టీ శ్రేణులతో అభినయ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాము చేసిన అభివృద్ధి కారణంగా తిరుపతి ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని అభినయ్‌రెడ్డి తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ వంటి మూడు పార్టీలు ఏకమైనా, తిరుపతి ప్రజలు మాత్రం వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని స్పష్టం చేశారు. గతంలో ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని విధంగా తిరుపతి నగరంలో తాము చేసిన అభివృద్ధిని నగర ప్రజలు చూశారని, దాంతో ప్రజలంతా మీకే మద్దతుగా ఉంటామని ముక్తకంఠంతో చెబుతున్నారని చెప్పారు. అయినప్పటికీ తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సూచించారు. దాంతో తిరుపతిలో భారీ మెజారిటీ వచ్చే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

అందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు చేయాల్సిన విధి విధానాలపై భూమన అభినయ్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.ఇమామ్, కార్పొరేటర్ నరేంద్ర, పార్టీ నాయకులు గంగామోహన్, బాలకృష్ణ, జగన్నాథరెడ్డి, మస్తాన్, సుబ్రమణ్యం, రత్నమ్మ, జయప్రద, ఉమామహేశ్వరి, అమ్ములు, శాంత తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై బీజేపీ కక్ష సాధింపు

- అధికారం కోసం బీజేపీ కుట్ర రాజకీయాలు
- ఇండియా కూటమి నేతల విమర్శ



మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలసుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: భారతీయ జనతా పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిని అణచివేస్తోందని, మూడోసారి అధికారం చేపట్టాలనే ఆకాంక్షతో బీజేపీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని ఇండియా కూటమి నేతలు ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇండియా కూటమికి చెందిన ఆప్ నేతలు కల్లూరు బాలసుబ్రమణ్యం, వెంకటాచలపతి, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.రాంభూపాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బీజేపీ తీరుపై మండిపడ్డారు. అవినీతి అంతం నినాదంతో ఒక ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ పదేళ్ల కాలంలో జాతీయ స్థాయి పార్టీగా అవతరించిందన్నారు. బీజేపీ అవినీతిని ఎండగడుతూ ప్రజాదరణ పొందుతున్న గొప్ప నాయకుడు సీఎం కేజ్రీవాల్ అని తెలిపారు. ఇటీవల ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా 60 శాతం నిధులు 1బీజేపీకి చేరిన విషయం బహిర్గతమైందన్నారు. దీన్ని కప్పి పుచ్చుకునే విధంగా ప్రజలను పక్కదారి పట్టించేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు బనాయిస్తూ అరెస్ట్‌లకు తెర లేపిందన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో ఇండియా కూటమిలో కీలకపాత్ర పోషిస్తున్న సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలు సీజ్ చేయడం బీజేపీ కుట్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు. బీజేపీ అరాచక పాలనను అంతం చేసే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు.

వేడుకగా లక్ష కుంకుమార్చన



తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరిగిన లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మూడు రోజుల పాటు తలపెట్టిన లక్ష కుంకుమార్చన శుక్రవారం ఉదయం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలోని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ చేపట్టారు. అనంతరం ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపానికి శ్రీతాతయ్యగుంట గంగమ్మ తల్లి ఉత్సవమూర్తిని వేంచేపు చేసి వేదికపై కొలువుదీర్చారు. ఈ సందర్భంగా అర్చక పండితులు గణపతి హోమం చేపట్టారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా అమ్మవారి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, వారికి అమ్మవారి ప్రసాదంగా వెండి డాలర్, పసుపు, కుంకుమ, పసుపుదారం, ప్రసాదం అందజేశారు. అమ్మవారి లక్ష కుంకుమార్చన శని, ఆదివారం రెండు రోజుల పాటు ఆలయంలో జరుగనుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈఓ మమత, ఆలయ కమిటీ సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, ఎం.హరినాథ్‌రెడ్డి, వి.కృష్ణమ్మ, టి.రమణమ్మ, వి.గీత, ఎస్.భారతి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

12 నుంచి పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయని జేఈఓ వీరబ్రహ్మం తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బ్రహ్మోత్సవాల్లో రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

12న ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజవాహనంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 20న ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 17న రాత్రి 8 నుంచి 10 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణోత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చని జేఈఓ తెలిపారు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారన్నారు. అలాగే ఏప్రిల్ 21వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు పుష్పయాగం ఘనంగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో రోజూ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురి అరెస్ట్



పట్టుబడిన మద్యం, నిందితులను చూపిస్తున్న సెబ్ అధికారులు

తిరుపతి క్రైమ్: అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురిని తిరుపతి రూరల్ సెబ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగ తెలిపిన వివరాల మేరకు.. జిల్లా సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్రకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు సెబ్ అధికారులు తనిఖీలు చేస్తుండగా తిరుచానూరు-తనపల్లి రోడ్డు ఐస్ ఫ్యాక్టరీ దగ్గర అనుమానాస్పదంగా ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకునానరు. వారి వద్దనున్న స్కూటీని తనిఖీ చేశారు. వారి వాహనంలో 40 వేల 300 రూపాయల విలువ చేసే 102 క్వాటర్ బాటిళ్లు ఉన్నాయి. ద్విచక్ర వాహనాన్ని, మద్యంను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తిరుచానూరు చెందిన నెల్లూరు యుగంధర్, చంజీ సుబ్రమణ్యం, ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తున్న సేల్స్‌మెన్ అబ్దుల్ రెహమాన్, ఎస్.రాజాను అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారయ్యాడు. అతని కోసం గాలిస్తున్నారు.

క్లుప్తంగా

ఎన్ఎస్‌యూలో క్యాంపస్ డ్రైవ్

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం(ఎన్ఎస్‌యూ) మోడల్ కెరియర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కేంద్రీయ సంస్కృత పాఠశాలలో సంస్కృత అధ్యాపకుల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో వర్సిటీ నుంచి 8మంది విద్యార్థులు అధ్యాపక ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమశ్రీ, మోడల్ కెరియర్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జేబీ చక్రవర్తి, అరుణాచల్ ప్రదేశ్ వివేవకానంద కేంద్రీయ పాఠశాల ప్రిన్సిపల్ కే.జయసర్కార్, ఎం.మారుతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



ప్రపంచ జల దినోత్సవంలో ప్రసంగిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ : ఎస్వీయూ భూగర్భ శాస్త్ర విభాగం, తిరుపతి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వీసీ ఆర్.రామ్మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నీటి లభ్యత, వినియోగం, కొరత వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశోధనలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో నీటి సంక్షోభం ప్రజలను పీడిస్తుందన్నారు. ప్రతి పౌరుడు నీటి సంరక్షణకు ప్రతినబూనాలని కోరారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తులసి రామకృష్ణారెడ్డి, పాండిచ్చేరి వర్సిటీ ప్రొఫెసర్ శివమూర్తిరెడ్డి, జియాలజీ విభాగాధిపతి సురేష్, రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

13 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడిపిన 13 మందికి రూ.1.30 లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు 13 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

ఊంజల్‌సేవలో పద్మావతీ అమ్మవారు



నారాయణవనం: టీటీడీ అనుబంధ పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంగుణోత్తర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవారు ఊంజల్‌సేవలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం సుప్రభాతసేవతో నిత్యపూజాకైంకర్యాలను, మూలవర్లకు శుక్రవార అభిషేకాలను పూర్తి చేసి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం నిత్య పూజలు పూర్తి అయిన తర్వాత అమ్మవారిని పట్టుపీతాంబరాలు, స్వర్ణాభరణాలను, సుగంధ పుష్ప మాలికలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింప చేశారు. ఆలయ అంతర ప్రాకారంలో ఊరేగిన అమ్మవారు ఊంజల్ మండలంలో ఊయలపై కొలువుదీరారు. దర్శించున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, అర్జితం అధికారి భరత్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గజ వాహనంపై కరకంఠేశ్వరుడు



కటాక్షిస్తున్న కామాక్షీ సమేత కరకంఠేశ్వరుడు

నగరి : పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కామాక్షీ సమేత కరకంఠేశ్వర స్వామి గజ వాహనంపైనుంచి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంక్షేమ పాలనకు పట్టం కడదాం

- మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించండి
- 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ



చెవిరెడ్డి లక్ష్మీకి స్వాగతం పలుకుతున్న తిరుచానూరు సర్పంచ్ సతీమణి మధు రెడ్డి

చంద్రగిరి: గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సాగిన సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కడదామని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పిలుపునిచ్చారు. తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతి నగర్ నుంచి 'మీతోనే..మీ మోహిత్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన మోహిత్‌ను నిండు మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించాలని ఆమె అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవలు రెట్టింపు సంతోషాన్ని తెచ్చిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ మహిళలు కర్పూర హారతులు పట్టి సాదర స్వాగతం పలికారు. మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక మహిళలు చెవిరెడ్డి లక్ష్మీతో కలిసి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రతి గడపలో ఆదరణ

మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు పంచాయతీ ప్రశాంతి నగర్‌లో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీ స్థానికుల నుంచి పెద్దఎత్తున అభిమానాన్ని చాటుతున్నారు. కార్యక్రమానికి హాజరైన ఆమెకు సర్పంచ్ సతీమణి మధు రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిలా అండగా నిలిచిన వ్యక్తి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఈ ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో గెలిపించుకుని, చెవిరెడ్డి రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్ రెడ్డి, బుజ్జిరెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లను అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీ

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు



సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్న దేనని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నెమళ్లగుంట్లపల్లి, అనుప్పల్లి, అనుప్పల్లి హరిజనవాడ, రేకలచేను, ఉప్పిలివంక, జయలక్ష్మీపురం గ్రామాల్లో 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ మేరకు ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథ రెడ్డి, సర్పంచులు గోవర్ధన్, హిమాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ పంచాయతీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు బీకిరెడ్డి, శంకర్‌రెడ్డి, యశ్వంత్, భాస్కర్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, ఎల్లయ్య, రాజశేఖర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సతీష్, దేవరాజులరెడ్డి, చెంగారెడ్డి, బాల మురళి, కేశవులురెడ్డి, జాజిరెడ్డి, లక్ష్మీపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిన్నారులతో ప్రేమగా ముచ్చటిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయండి

తిరుపతి తుడా: ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సీ-విజిల్ యాప్‌కు ఫిర్యాదు చేయాలని తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసే అంశాల్లో డబ్బులు, లిక్కర్ పంపిణీ, బెదిరింపులు, ఉచిత బహుమతులు పంపిణీ, ఆయుధాల ప్రదర్శన, ఫేక్ న్యూస్ అంశాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపాలని ఆమె కోరారు. వాయిస్‌లను సైతం సీ-విజిల్ యాప్‌లో పంపించవచ్చన్నారు. అదేవిధంగా కంట్రోల్ రూములోని 0877-2256766 నంబర్‌కు కాల్ చేసి కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయవచ్చని ఆమె కోరారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

తిరుపతి రూరల్: తిరుపతి శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా బ్రాహ్మణపట్టు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. చివరి రోజు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నీటి ప్రాముఖ్యత గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందించారు. ముగింపు కార్యక్రమానికి వెంకటేశ్వర పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. యువత గ్రామాల్లోకి వచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ వీఎల్ఎస్ రెడ్డి, డాక్టర్ సరళ, డాక్టర్ లీలావతి, డాక్టర్ వాణి, డాక్టర్ గణేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు పల్లె జానపద స్వరగానం

తిరుపతి కల్చరల్: కనుమరుగవుతున్న జానపద పాటలను పరిరక్షించి నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఎస్వీయూనివర్సిటీలోని ఆర్ట్స్ బ్లాక్‌లో పల్లె జానపద స్వరగానం కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జానపద స్వరగానం కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది జానపద కళాకారులు పాల్గొననున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రచయిత ధనాశి ఉషారాణి స్వీయ రచన చేసిన పంచరవళి సంతకం పుస్తక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.

12 నుంచి పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయని జేఈఓ వీరబ్రహ్మం తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బ్రహ్మోత్సవాల్లో రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

12న ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజవాహనంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 20న ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 17న రాత్రి 8 నుంచి 10 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణోత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చని జేఈఓ తెలిపారు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారన్నారు. అలాగే ఏప్రిల్ 21వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు పుష్పయాగం ఘనంగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో రోజూ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురి అరెస్ట్

తిరుపతి క్రైమ్: అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురిని తిరుపతి రూరల్ సెబ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగ తెలిపిన వివరాల మేరకు.. జిల్లా సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్రకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు సెబ్ అధికారులు తనిఖీలు చేస్తుండగా తిరుచానూరు-తనపల్లి రోడ్డు ఐస్ ఫ్యాక్టరీ దగ్గర అనుమానాస్పదంగా ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకునానరు. వారి వద్దనున్న స్కూటీని తనిఖీ చేశారు. వారి వాహనంలో 40 వేల 300 రూపాయల విలువ చేసే 102 క్వాటర్ బాటిళ్లు ఉన్నాయి. ద్విచక్ర వాహనాన్ని, మద్యంను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తిరుచానూరు చెందిన నెల్లూరు యుగంధర్, చంజీ సుబ్రమణ్యం, ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తున్న సేల్స్ మెన్ అబ్దుల్ రెహమాన్, ఎస్.రాజాను అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారయ్యాడు. అతని కోసం గాలిస్తున్నారు.



పట్టుబడిన మద్యం, నిందితులను చూపిస్తున్న సెబ్ అధికారులు

భక్తిప్రపత్తులతో ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలో సురుటుపల్లెలోని శ్రీ సర్వ మంగళా సమేత శ్రీ పళ్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం భక్తిప్రపత్తులతో ప్రదోష పూజలు నిర్వహించారు. నందీశ్వరుడు, వాల్మికేశ్వరస్వామికి ఏక కాలంలో పూజలు చేశారు. ఈ పూజలకు ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఆలయ చైర్మన్ ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కవిత, మంజుల, ఉమాపతి, మునివేలు, ఆనంద్ ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిఘా నీడన రుయా



రుయాలో సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు

- రుయా భద్రతకు యంత్రాంగం చర్యలు
- 120 హెచ్‌డీ సీసీ కెమెరాల ఏర్పాటు
- రోగుల భద్రతకు పెద్దపీట

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆస్పత్రి ఇకపై నిఘా నీడన ఉండనుంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులతో పాటు వైద్యసిబ్బంది, వైద్యసేవలు సంబంధించిన ప్రతి అంశం ఇకపై సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కానున్నాయి. తిరుపతి రుయా ఆస్పత్రికి రోజూ వందలాది మంది రోగులు, వారికితోడుగా సహాయకులు వస్తుంటారు. దీంతో రుయా నిత్యం రద్దీగా ఉంటోంది. అలానే వైద్యసేవలు అందించేందుకు వందలాది మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. రుయా ప్రాంగణం వేలాదిమందితో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో పర్యవేక్షణ సమస్యగా మారింది. రుయాలో సరైన నిఘా వ్యవస్థ లేకపోవడంతో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. రోగుల భద్రత సమస్యగా మారింది. దీంతో పాటు ఆస్పత్రి ప్రాంగణంలో తరచూ వాహనాలు చోరీకి గురవుతున్నాయి. రుయా పరిసర ప్రాంతాల్లో నిత్యం అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. చోరీలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా నిఘా వ్యవస్థ లేకపోవడంతో సరైన పరిష్కారం లభించడం లేదు. వీటిని అరికట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. ఇక అత్యవసర విభాగంలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. ఆస్పత్రిలో వైద్యులు విధులకు సరిగా రావడం లేదని, అక్కడక్కడా రోగుల నుంచి కిందిస్థాయి సిబ్బంది డబ్బులు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. వీటన్నింటిని నిలువరించడం అధికారులకు సవాల్‌గా మారింది. దీంతో రుయా అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఆస్పత్రిలో రోగుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇటీవల ఆస్పత్రిలో పూర్తిస్థాయి నిఘా ఉంచేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

120 హెచ్‌డీ సీసీ కెమెరాలు..

రుయా ప్రాంగణం, ఆస్పత్రి అత్యవసర విభాగం, పరిపాలన విభాగంతో పాటు అన్ని వార్డులు, ఓపీ విభాగాలు, పార్కింగ్, మందుల షాపులు ఇలా అన్ని ప్రాంతాలను కలుపుతూ మొత్తం 120 సీసీ హెచ్‌డీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అత్యంత క్లారిటీతో వీక్షించేలా వీటిని ఆధునికంగా ఏర్పాటు చేశారు. రోగుల భద్రత, రోగులకు అందుతున్న వైద్యం, వార్డుల పర్యవేక్షణ, శానిటేషన్, సెక్యూరిటీ విధుల పర్యవేక్షణ వంటి అంశాలపై నిత్యం పరిశీలించేందుకు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశారు.

వారం రోజుల సామర్థ్యం..

రుయాలో రోగుల భద్రత, ఆస్పత్రి పర్యవేక్షణకు పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశాం. రుయా ప్రాంగణంలోని ప్రతి ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టేలా 120 హెచ్‌డీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. రోగుల భద్రత, వాహనాల చోరీ అంశాల్లో ఏదైనా చోటు చేసుకున్నప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాలి. సీసీ పుటేజీ స్టోరేజ్ సామర్థ్యం కేవలం వారం రోజుల మాత్రమే ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తించి ఏదైనా ఇబ్బందులు వస్తే వెంటనే స్పందించి బాధితులు ఫిర్యాదు చేయాలి. ముఖ్యమైన వార్డుల్లో పర్యవేక్షణకు కనీసం ఆరు నెలలు పుటేజీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

- డాక్టర్ రవిప్రభు, రుయా సూపరింటెండెంట్

ప్రతి పుస్తకం డిజిటలైజ్ కావాలి



వీసీ శ్రీకాంత్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రంథాలయ సిబ్బంది, అధికారులు

తిరుపతి సిటీ : నేటి ఆధునిక యుగంలో ప్రతి పుస్తకాన్ని డిజిటలైజ్ చేసి పాఠకులకు అందుబాటులో ఉండేలా చూడడం గ్రంథాలయ ఉద్యోగుల కర్తవ్యమని ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జాతీయ గ్రంథాలయ మిషన్ ఆధ్వర్యంలో వర్సిటీలో జరుగుతున్న ఉద్యోగుల 33వ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న పౌరగ్రంథాలయ సిబ్బంది వీసీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చొరవతో మంత్రిత్వశాఖ ప్రోత్సాహంతో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వీసీని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర పౌర గ్రంథాలయ సిబ్బంది, ఎస్వీయూ గ్రంథాలయ అధికారి సురేంద్రబాబు, ద్రావిడ వర్సిటీ గ్రంథాలయ అధికారి దొరస్వామి పాల్గొన్నారు.

భూగర్భ జలాలను రక్షించుకుందాం



అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చంద్రగిరి: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఆ సంస్థ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెంకటరామాపురం వడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులు గ్రామస్తులకు మంచినీటి ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుమలత, ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ అరుణకుమారి దొమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోమారు గెలిపిద్దాం

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించండి: చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనుల పట్ల ప్రజల్లో ఆనందం కనిపిస్తోంది.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారంతా సంక్షేమ సారథికే మరోసారి పట్టం కట్టాలని చెవిరెడ్డి మంజుల కోరారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని పనపాకం పంచాయతీ పరిధిలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డితో కలసి మీతోనే..మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానికులు పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెతో మాట్లాడుతూ కరోనా సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని, వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరిస్తామంటూ గ్రామస్తులు హామీ ఇచ్చారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనులు యథావిధిగా కొనసాగాలంటే అందరివాడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చెవిరెడ్డి మంజుల గ్రామస్తులకు విన్నవించారు. ప్రతి ఇంటికి వెళ్తూ జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు ప్రగతి పనులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరు మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం, సింగిల్‌విండో చైర్మన్ వరలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పానేటి చెంగ్రాయులు, మణి యాదవ్, డాక్టర్ రెడ్డప్ప, గోపాల్, మాతయ్య, నాగేశ్వరరావు, మునిరాజ, నాగభూషణం, నగరి చంద్ర, దూర్వాకులు, తదితరులు పాల్గొన్నారు.



పనపాకం పంచాయతీలో పర్యటిస్తున్న చెవిరెడ్డి మంజుల



చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల